TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 118 | శనివారం, ఆగస్టు 31, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

### నా వ్యాఖ్యల పట్ల....

## బేషరుతుగా విచారం



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవితకు బెయిల్ మంజూరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన మరుసటి రోజే, అలాంటి వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. అయితే, 'అటువంటి నివేదికల'లో తనకు ఆపాదించబడిన వ్యాఖ్యలు సందర్భోచితంగా తీసుకోబడ్డాయని మరియు న్యాయ ప్రక్రియపై తనకు గట్టి నమ్మకం ఉందని పునరుద్ఘాటించారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి కవితకు సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్‌పై వ్యాఖ్యానించడంతో ఆమె ఢిల్లీలో ఉన్నప్పుడు ఐదు నెలల్లోనే ఆమెకు బెయిల్ ఎలా వచ్చిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 15 నెలల తర్వాత ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు దక్కింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇంకా ఉపశమనం లభించలేదని ఆయన అన్నారు. ఆయన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకుంది. "బాధ్యతగల ముఖ్యమంత్రి ఇది ఎలాంటి ప్రకటన?" అని సుప్రీంకోర్టు గురువారం ప్రశ్నించింది.

దీనిని అనుసరించి, శుక్రవారం, ముఖ్యమంత్రి తనకు భారత న్యాయవ్యవస్థపై అత్యున్నత గౌరవం మరియు పూర్తి విశ్వాసం ఉందని పేర్కొంటూలో పోస్ట్ చేశారు. "ఆగస్టు 29, 2024 నాటి కొన్ని పత్రికా నివేదికలు నాకు ఆపాదించబడిన వ్యాఖ్యలతో నేను గౌరవనీయ న్యాయస్థానం యొక్క న్యాయపరమైన విజ్ఞతను ప్రశ్నిస్తున్నాను అనే అభిప్రాయాన్ని ఇచ్చాయని నేను అర్థం చేసుకున్నాను" అని అతను చెప్పాడు.

### ధ్యాన్‌చంద్‌కు...

## ప్రధాని నివాళులు



న్యూఢిల్లీ: జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. హాకీ దిగ్గజం, స్వర్గీయ మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ స్పోర్ట్ డేను ఘనంగా నిర్వహించాడు. ఈ మేరకు ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రధాన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లిన అథ్లెట్లతో సంభాషించిన వీడియో అందులో ఉంది. భారత్ కోసం క్రీడల్లో పాల్గొన్న ప్రతి అథ్లెట్‌కు అభినందనలు చెప్పేందుకు ఇంతకుమించిన తరుణం మరొకటి ఉండదని ప్రధాని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు మద్దతుగా నిలుస్తూ..యువతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు సదా సిద్ధంగా ఉంటుందన్నారు. తమకిష్టమైన క్రీడల్లో రాణించేలా క్రీడాకారులకు అండగా నిలుస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

### కెసిఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావడం

## హాస్యాస్పదం



హైదరాబాద్: బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. ప్రగతి భవన్‌లోకి ఎవరినీ రానివ్వకుండా సెక్రటేరియట్ ఆయన వెళ్లకుండా బాధ్యతారహితంగా వ్యవహరించారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత పది సంవత్సరాల నుంచి రైతులను పట్టించుకోని కెసిఆర్.. ఇప్పుడు ప్రజాక్షేత్రంలోనికి వస్తున్నాడని అనడం ఏంటని మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో రైతుల తరపున పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సమీక్షలు జరుపుతున్నారని ప్రశంసించారు. ప్రతిపక్ష హోదాలో మాజీ సిఎం కెసిఆర్ సభకు రావాలని రేవంత్ రెడ్డి ఆహ్వానించారని, కానీ ఒక్కసారి మాత్రమే వచ్చారని, ఆయనకు ప్రజలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని జగ్గారెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు ఇవ్వాలని పాలక పక్షం కోరినా కూడా పట్టించుకోలేదన్నారు. కెసిఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని బిఆర్ఎస్ నేతలు స్టేట్‌మెంట్లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని జగ్గారెడ్డి చురకలంటించారు.

### ఆ విషయంలో...

## ఇంకా మార్పులు చేయాలి

### : రాజ్‌నాథ్ సింగ్



తిరువనంతపురం: దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నేరాలను చూస్తుంటే ఎన్ని మార్పులు చేసినా ఇంకా చేయాల్సింది ఉందనిపిస్తోందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కేరళలోని తిరువనంతపురంలో ఓ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మీడియాతో ముచ్చటించారు. అత్యాచార నిందితులకు శిక్షలు మరింత కఠినతరం చేసేలా ప్రభుత్వ సవరణలు చేసిందన్నారు.

మరణశిక్ష విధించేలా చట్టంలో మార్పులు చేశామని పేర్కొన్నారు. మహిళలపై నేరాల విషయంలో కేంద్రం కఠిన వైఖరి అవలంబిస్తున్నప్పటికీ రాష్ట్రాలు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఇవాళ భారత దేశాన్ని ప్రపంచం భిన్నమైన కోణంలో పరిశీలిస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం పట్ల ఔన్నత్యం, గౌరవం పెరిగిందని ప్రశంసించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటనలో ఉన్నారని, కొద్ది రోజుల క్రితం రష్యా పర్యటనకు కూడా వెళ్లారని రాజ్‌నాథ్ సింగ్ గుర్తు చేశారు. రష్యా, ఉక్రెయిన్‌లు ఒకరితో ఒకరు యుద్ధం చేస్తున్న సమయంలో పిఎం నరేంద్ర మోడీ ఇరు దేశాలలో పర్యటించిన ప్రముఖుడు అని కొనియాడారు. దక్షిణ భాగంలో భారతదేశం అతిపెద్ద వాయిస్‌గా మారిందని, ప్రతి దేశం ఇప్పుడు ముఖ్యమైన సమస్యలపై భారతదేశం అభిప్రాయాన్ని తీసుకుంటున్నాయని వివరణ ఇచ్చారు. ఇంతకుముందు భారత దేశ ప్రధాని ఇతర దేశాల్లో పర్యటించినప్పుడు భారత్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదని రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు.

### బిజెపిలో చేరిన జార్ఖండ్ మాజీ

## సిఎం చంపై సొరైన్



రాంచీ: జెఎంఎం పార్టీని వదిలేసిన రెండు రోజులకే జార్ఖండ్ ముఖ్యమంత్రి చంపై సొరేన్ ఆగస్టు 30 న బిజెపిలో చేరారు. ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో ఆయన మద్దతుదారులు కూడా బిజెపిలో చేరారు. వారంతా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిస్వ సమక్షంలో బిజెపిలో చేరారు. తనను కాషాయ పార్టీలోకి ఆహ్వానించినప్పుడు చంపై సొరేన్ భావోద్వేగానికి గురయ్యారు. తన 67వ వయస్సులో ఆయన బిజెపిలో చేరారు. ఆయన షెడ్యూల్ తెగకు చెందిన వ్యక్తి. ఆయన కులానికి పెద్ద ఓటు బ్యాంకు ఉంది. అదే జెఎంఎంకు మూలాధారం. జార్ఖండ్ ప్రభుత్వం పనిచేస్తున్న తీరు, విధానాలు నచ్చక బుధవారం చంపై సొరేన్ జార్ఖండ్ ముక్తి మోర్చా(జెఎంఎం) పార్టీని వదిలేశారు. ఎన్నో ఏళ్లు ఆ పార్టీకి సేవలందించిన ఆయన ఇప్పుడు బిజెపిలో చేరారు. చంపై సొరేన్ 'జార్ఖండ్ టైగర్' అన్న బిరుదు పొందారు. 1990 దశకంలో ఆయన జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడడంతో ఆయనకు ఆ ఖ్యాతి దక్కింది. దక్షిణ బీహార్ లో భాగంగా ఉండిన జార్ఖండ్ 2000 లో ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. జార?ండ్ 81 అసెంబ్లీ స్థానాలకు ఈ ఏడాది రెండో భాగంలో ఎన్నికలు జరుగనున్నాయి. 'కోల్హన్ టైగర్'గా ప్రసిద్ధి చెందిన చంపై సొరేన్ ఒక ప్రముఖ జెఎంఎం నాయకుడి నుండి బిజెపిలోకి రాజకీయ ప్రయాణం అనేక మలుపులులతో కూడుకున్నది. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సి రావడంతో ఆయన బాధకు గురయ్యారు. దాంతో బిజెపికి దగ్గరయ్యారు.



## పద్మశాలి సామాజికవర్గ సంక్షేమానికి కృషి చేస్తా

సిద్ధిపేట : పద్మశాలి సామాజిక వర్గ సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పద్మశాలి నగర్ లో రూ.45 లక్షలతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూం కు శంకు స్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్, రీడింగ్ రూం నిర్మాణాన్ని త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. నేతన్న బంధు కు సంబంధించి రూ.30 కోట్లు నేతన్న బకాయిలు పూర్తయ్యాయని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 1 ద్వారా నేతన్న ఉత్పత్తి చేసే ప్రతి వస్త్రాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి పాఠశాలకు తదితర అవసరాలకు వినియోగించుకుంటామని అన్నారు. హుస్నాబాద్ లో హాండ్లమ్స్ అండ్ టెక్స్ టైల్స్ తదితర అభివృద్ధికి ప్రభుత్వపరంగా చేయాల్సిన అంశాల పై ప్రాజెక్ట్ తయారు చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. షెడ్ల నిర్మాణం, మగ్గాలు చేనేత వర్గానికి సంబంధించి ఆర్థికంగా ఎదగడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు.



# ఆసియా సంపన్న సిటీ జాబితాలో హైదరాబాద్

హైదరాబాద్: ఆసియాలోనే బిలియనీర్ల క్యాపిటల్‌గా ముంబై మహానగరం నిలిచింది. భారతదేశపు వాణిజ్య రాజధానిగా ముంబైకి పేరుంది. ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో అత్యంత సంపన్నుల స్థావరం జాబితాలో ముంబై ప్రస్తుతం బీజింగ్‌ను దాటేసింది. 2024 హురూన్ ఇండియా రిచ్ లిస్టు క్రమంలో ఇప్పుడు ముంబై తొలి స్థానంలో ఉండగా తరువాతి స్థానంలో న్యూఢిల్లీ, హైదరాబాద్ నిలిచాయి. ముంబైలో బిలియనీర్ల సంఖ్య ఇప్పుడు మొత్తం 386కు చేరింది. ఢిల్లీలో బిలియనీర్ల సంఖ్య 18 మంది కొత్త పేర్లతో 217కు చేరింది. కాగా హైదరాబాద్ ఈ విషయంలో తొలిసారి బెంగళూరును దాటేసింది. సంపన్నుల జాబితాలో మూడవ స్థానంలో నిలిచింది. ఇక్కడ కొత్తగా 17 మంది ఈ జాబితాలో చేరడంతో మొత్తం బిలియనీర్ల సంఖ్య 104 అయింది. ఇంతకు ముందు బెంగళూరు మూడో స్థానంలో ఉండగా హైదరాబాద్ చెక్‌పెట్టింది. ముంబై బిలియనీర్ల సంఖ్యతో ఈ నగరంలోని బిలియనీర్ల మొత్తం సంపద 445 బిలియన్లకు చేరింది. ఇక ఆసియాలో నెంబర్ 1 బిలియనీరు సిటి అయిన ముంబై ప్రపంచ వ్యాప్త జాబితాలో చూస్తే 3వ స్థానంలో ఉంది. తొలి స్థానంలో న్యూయార్క్, రెండో స్థానంలో లండన్ ఉంది. మూడవ స్థానంలో ముంబై నిలిచింది.

# క్షమించండి... తప్పు జరిగింది: మోదీ



ముంబై : మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్షమాపణలు తెలిపారు. ఛత్రపతి మహారాజ్‌ను తమ దైవంగా భావించే వారు ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురయ్యారని, వారికి తలవంచి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. దైవం కంటే ఏదీ గొప్పది లేదని తెలిపారు. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా మాల్వాన్‌లో శుక్రవారం పర్యటించిన సందర్భంగా మోదీ మాట్లాడుతూ, క్షమాపణలు చెప్పే నైజం విపక్షాలకు లేకున్నా తాను మాత్రం శివాజీ విగ్రహం కూలిపోయిన ఘటనపై క్షమాపణలు తెలియజేస్తున్నానని అన్నారు. రాజ్‌కోట్ కోటలో పురాణ పాలకుడి విగ్రహం కూలిన ఘటనలో ఛత్రపతి శివాజీతో పాటు గాయపడిన వారందరికీ ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణలు చెప్పారు. "నేను ఇక్కడకు దిగిన క్షణంలో, విగ్రహం కూలినందుకు నేను మొదట శివాజీకి క్షమాపణ చెప్పాను. కూలినందుకు గాయపడిన ప్రజలకు కూడా క్షమాపణలు కోరుతున్నాను" అని మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో ప్రధాని మోదీ అన్నారు.

"ఛత్రపతి శివాజీ మహారాజ్‌ని తమ ఆరాధ్యదైవంగా భావించి, తీవ్రంగా గాయపడిన వారికి నేను శిరస్సు వంచి వారికి క్షమాపణలు చెబుతున్నాను. మన విలువలు వేరు. మనకు మన దైవం కంటే పెద్దది ఏమీ లేదు," అన్నారాయన.

గతేడాది డిసెంబర్‌లో నేవీ డే వేడుకల సందర్భంగా ప్రధాని మోదీ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహం మరాఠా నావికాదళం మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్‌ల సముద్ర రక్షణ మరియు భద్రతకు సంబంధించిన వారసత్వాన్ని మరియు ఆధునిక భారత నౌకాదళంతో దాని చారిత్రక సంబంధాన్ని గౌరవించే లక్ష్యంతో నిర్మించబడింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి కూటమి విగ్రహ నిర్మాణం విషయంలో అధికార ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ఆరోపించింది మరియు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మరియు ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. దురదృష్టకరమైన నష్టాన్ని పరిశోధించడానికి భారత నావికాదళం నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు మరియు సాంకేతిక నిపుణులతో సంయుక్త సాంకేతిక కమిటీని ఏర్పాటు చేస్తున్నారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో వద్వన్ ఓడరేవు,ఇతర ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఛత్రపతి శివాజీని తమ పూజ్య దైవంగా ఆరాధించే వారందరి మనోభావాలు ఈ విగ్రహం కూలిపోవడం వల్ల దెబ్బతిని ఉంటాయి... అందుకే నేను క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. తన సంస్కారం పూర్తిగా భిన్నమైనదని, మనకు గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే గొప్పది ఏదీ లేదన్నారు. గత ఏడాది నేవీ డే (డిసెంబర్ 4) నాడు సింధుదుర్గ్‌లోని మల్వాన్ తహసీల్‌లోని రాజ్‌కోట్ కోటలో ప్రధాని మోదీ 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఈ విగ్రహం నాలుగు రోజుల క్రితం కుప్పకూలింది. అదే స్థలంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పునర్నిర్మిస్తామని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తెలిపారు.

# అధికార పార్టీ కనుసన్నల్లో పోలీస్ వ్యవస్థ: ధన్ పాల్

నిజామాబాద్: రాజకీయాలకు సంబంధం లేకుండా స్వయం ప్రతిపత్తితో ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్ రక్షణ వ్యవస్థ అధికార పార్టీ నాయకులకు గులాంగిరి చేయడం సిగ్గు చేటని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. అలాంటి అధికారులు ఖాకి చొక్కా తీసి ఖాద్దరు చొక్కా వేసుకోవాలని ఎద్దేవా చేశా రు.సీఐల బదిలీ ఉత్తర్వులు ఇచ్చి మళ్ళీ ఆపడం పై ఉన్న మతాలబ్ ఏంటో కమీషనర్,ఐజీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న సీఐల బదిలీ ఉత్తర్వులు ఆగిపోవడం పై నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పందించారు.



ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో కొందరి సీఐల పై ఎన్నో అభియోగాలు వస్తున్నా ఏళ్ల తరబడి అదే పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నా ఎందుకు వారి పై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో కొందరు ఖాకీలు గులాబీ కండువా వేసుకు న్న కార్యకర్తలగా పని చేసి ప్రభుత్వం మారగానే వారు కూడా పార్టీ ఫిరాయించి నట్లు కాంగ్రెస్ నేతలకు గులాం గిరి చేస్తు న్నారన్నారు. నిజామాబాద్ నగరంలో పోలీస్ అధికారిగా పని చేయాలంటే ముందు కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇక్క డ రావాలా ఏంటి అని ఏద్దేవా చేశారు. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ అన్ని శాఖల్లో తలదుర్చడం వల్లే ఈ తంతు అంత జరుగుతుందని మండి పడ్డారు. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు అపార నమ్మకం ఉందని కొందరు అధి కారుల కారణంగా మొత్తం వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని అలాంటి వారు నిజామాబాద్ నగరాన్ని వదిలి వెళ్లిపోవాలని సూచించారు.

# కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుంది: బండి సంజయ్

హైదరాబాద్: 77 లక్షల మంది బిజెపికి ఓటేసి మద్దతుగా నిలిచారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి బలోపేతం కోసం కార్యకర్తల కృషి ఎప్పటికీ మరువలేనిదని, ప్రతీ బూత్‌కు కార్యకర్త తిరిగి తన కోసం పని చేశారని ప్రశంసించారు. నాగోల్‌లో బిజెపి సభ్యత్వం నమోదుపై మోర్చాల సెల్స్ సంయుక్త కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ ప్రసంగించారు. పైసలు ఇచ్చి బిజెపికి ఓటేయాలని కార్యకర్తలు ఎప్పుడు అడగలేదని స్పష్టం చేశారు. రెట్టించిన ఉత్సాహంతో కార్యకర్తలు మెంబర్ షిప్ చేయించారని, కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని, రైతు పండించే పంటలకు మోడీ మద్దతు ధర పెంచారని బండి ప్రశంసించారు. ఎస్సి, ఎస్టి యువతను ప్రారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును బిజెపి రాష్ట్రపతి రాష్ట్రపతిని చేసిందన్నారు. ఇద్దరు ఎంపిలున్న



పార్టీ వరసగా మూడో సారి అధికారంలోకి వచ్చిందన్నారు. జనతా పార్టీ లేకుంటే కాంగ్రెస్ దేశాన్ని ముక్కలు చేసేదన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర పదాధికారులు, మోర్చా, సెల్స్ రాష్ట్ర, జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు.. అండగా నేనున్నా : చంద్రబాబు

అమరావతి: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజ్ హాస్టల్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారనే అంశంపై పూర్తి స్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి విచారణ సాగుతోన్న విధానంపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ప్రతి 3 గంటలకోసారి తనకు రిపోర్ట్ చేయాలని అధికారులకు నిర్దేశించారు. మన ఇంట్లో ఆడబిడ్డలకు కష్టం వస్తే ఎలా స్పందిస్తామో.. అంతే సీరియస్‌గా స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలని సీఎం అన్నారు. విద్యార్థినుల ఆందోళన, ఆవేదనను పరిగణలోకి తీసుకుని పటిష్ట దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నేరం జరిగినట్లు రుజువైతే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థులు




ఫిర్యాదు చేసినా యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందనే ఆరోపణలపైనా విచారణ జరపాలని.. కాలేజీ యాజమాన్యం, అధికారుల అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎవరూ అధైర్య పడొద్దని.. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కాగా, ఈ ఘటనపై ఆందోళన చేస్తున్న విద్యార్థినులతో మంత్రి కొల్లు రవీంద్ర పలు దఫాలుగా చర్చలు జరిపారు. మంగళవారం నాటికి విచారణ పూర్తి చేసి, బాధ్యులను శిక్షిస్తామని వారు హామీ ఇచ్చారు. ఎటువంటి వీడియోలు బయటకు రానీయకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థినులకు రక్షణగా మహిళా పోలీసు టీంను ఏర్పాటు చేశారు. మంత్రి రవీంద్ర హామీలకు అంగీకరించిన విద్యార్థినులు తమ ఆందోళనను విరమించారు. విచారణ పూర్తి అయ్యే వరకు తరగతులకు హాజరుకాకూడదని విద్యార్థినిలు నిర్ణయించారు.

# జగదీశ్ టైట్లర్‌పై అభియోగాలు నమోదు చేయమన్న ఢిల్లీ కోర్టు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత జగదీశ్ టైట్లర్ కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల సమయంలో ఢిల్లీలోని పుల్ బంగాస్ లో ముగ్గురు వ్యక్తుల హత్యకు సంబంధించి జగదీశ్ టైట్లర్‌పై హత్య, ఇతర నేరాల కింద అభియోగాలను నమోదు చేయాలని ఢిల్లీ ప్రత్యేక న్యాయస్థానం సిబిఐని శుక్రవారంనాడు ఆదేశించింది. నిందితుడి విచారణకు తగినన్ని సాక్ష్యాలున్నలున్నట్టు ప్రత్యేక సిబిఐ న్యాయమూర్తి రాకేశ్ సియాల్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. సిబిఐ ఛార్జిషీటులో ఇంతకుముందు ఒక ప్రత్యక్ష సాక్షి వాంగ్మూలం ఇచ్చాడు. 1984 నవంబర్ 1న ఒక తెల్లటి అంబాసిడర్‌లో వచ్చిన జగదీశ్ టైట్లర్.. పుల్ బంగాస్ గురుద్వారా వద్ద కారు దిగారని, అల్లరిమూకను రెచ్చగొట్టారని, మన తల్లిని చంపిన సిక్కులను మట్టుబెట్టండంటూ రెచ్చగొట్టారని అతను చెప్పాడు. ఈ అల్లర్లలో ముగ్గురు వ్యక్తులు హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో టైట్లర్‌పై వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని కోర్టు పేర్కొంటూ సెప్టెంబర్ 13వ తేదీకి ఈ కేసును వాయిదా వేసింది. తదుపరి విచారణ తేదీకి కోర్టు ముందు టైట్లర్ హాజరుకావాలని కూడా కోర్టు ఆదేశించింది.

# పేదల ఇళ్లపైకి బుల్ డోజర్లా... రేవంత్ పై కెటిఆర్ ఫైర్

హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లు పంపుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. మీరు చెప్పినట్లుగా, ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చడం అమానవీయం, అన్యాయం అని మల్లికార్జున్ ఖర్గేను ఉద్దేశించి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

పేదల ఇళ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్‌లు పంపుతుంది. రాష్ట్రం బుల్డోజర్ రాజ్యంగా మారకుండా సీఎంకు ఖర్గే సలహా ఇవ్వాలి. నోటీసులు ఇవ్వకుండా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 75 ఇండ్లను కూల్చేశారు. ఈ 75 కుటుంబాల్లో దాదాపు 25 కుటుంబాలు వికలాంగులకు చెందినవి. రాష్ట్రంలో చట్టం, న్యాయ వ్యవస్థ పట్ల ధిక్కారం జరుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.



# సంపాదకీయం

శనివారం, ఆగస్టు 31, 2024

## తెలుగుకు పునర్వైభవం తేవాలి

జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతుంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉ ంటుంది. ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి – విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు... మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనువదించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు. ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదవుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న మాజీ సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు... తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు... గొప్పలను నిలబెట్టు కోవడమే గొప్ప.

## మాదిగ భవన్‌కు కేటాయించిన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి, నిర్మాణాలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలి



మహబూబ్ నగర్ :

మాదిగ భవన్ కు కేటాయించి న స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి, నిర్మాణాలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలిలి MRPS దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ. MRPS రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో మంత్రినీ కలిసి పిర్యాదు చేశారు మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ని ఏనుగొండ రెవిన్యూ వార్డు లో SVS హాస్పిటల్ వెనకాల, శివాలయం కు వెళ్లే దారిలో సర్వే నెంబర్ 25 లో మాదిగ భవన్ కు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి,అక్రమంగా భూమిని కబ్జా చేసి,నిర్మాణాలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లిజిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి ఫిర్యాదు చేయడం జరిగింది. హైదరాబాదులోని మంత్రుల నివాస సముదాయంలోని వారి నివాసం లో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. గత ప్రభుత్వం అన్ని కుల సంఘాలకు భవనాలు కేటాయించినట్లుగానే మాదిగ కుల సంఘానికి మాదిగ భవన్ పేరిట 500 గజాల స్థలానికి కేటాయించడం జరిగింది.మహబూబ్నగర్ అర్బన్ ఎమ్మార్వో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐ , సర్వేర్ సర్వే చేసి ఆ స్థలాన్ని మాకు కేటాయించడం జరిగింది. ఇతర కుల సంఘాలకు 2000 గజాలు, మూడువేల గజాలు కేటాయిస్తే మాదిగలకు 500 గజాల కేటాయించడం జరిగింది. అన్ని కుల సంఘాల మాదిరిగా మాకు మ్యాపు పై నక్ష వేసి ఎమ్మార్వో సంతకం చేసి ఇవ్వడం జరిగింది. మాకు కేటాయించిన స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా భూమిని కబ్జా చేసి అక్కడ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇట్టి విషయంపై అనేకసార్లు జిల్లా కలెక్టర్ కి అదేవిధంగా సంబంధిత తహసీల్దార్కి డిప్యూటీ తహసీల్దార్కి ఆర్ఐ కి తర్వాత తెలంగాణ రాష్ట్ర %ాజ /ాు% కమీషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా ఇప్పటివరకు మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని మంత్రివర్యులు దామోదర రాజనర్సింహకిలి వివరించి ఫిర్యాదు చేయడం జరిగింది. మాదిగల భవన్ కు కేటాయించిన స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చివేసి, ఆ స్థలంలో మాదిగ భవన్ నిర్మాణానికి సహకరించగలరని మంత్రి ని కోరారు.

## మాదిగ భవన్ కు కేటాయించి న స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి, నిర్మాణాలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలి %వీ=ూా% దక్షిణ తెలంగాణ అధ్యక్షులు మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ

మహబూబ్ నగర్ :

ఈరోజు MRPS రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దామోదర రాజా నర్సింహా గారిని కలిసి పిర్యాదు చెయ్యడం జరిగింది. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ని ఏనుగొండ రెవిన్యూ వార్డు లో SVS హాస్పిటల్ వెనకాల, శివాలయం కు వెళ్లే దారిలో సర్వే నెంబర్ 25 లో మాదిగ భవన్ కు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి,అక్రమంగా భూమిని కబ్జా చేసి,నిర్మాణాలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈరోజు హైదరాబాదులోని మంత్రుల నివాస సముదాయంలోని వారి నివాసం లో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. గత ప్రభుత్వం అన్ని కుల సంఘాలకు భవనాలు కేటాయించినట్లుగానే మాదిగ కుల సంఘానికి మాదిగ భవన్ పేరిట 500 గజాల స్థలానికి కేటాయించడం జరిగింది.మహబూబ్నగర్ అర్బన్ ఎమ్మార్వో గారు,డిప్యూటీ తహసీల్దార్, గారు ఆర్ ఐ గారు, సర్వేర్ గారు సర్వే చేసి ఆ స్థలాన్ని మాకు కేటాయించడం జరిగింది. ఇతర కుల సంఘాలకు 2000 గజాలు, మూడువేల గజాలు కేటాయిస్తే మాదిగలకు 500 గజాల కేటాయించడం జరిగింది. అన్ని కుల సంఘాల మాదిరిగా మాకు మ్యాపు పై నక్ష వేసి ఎమ్మార్వో సంతకం చేసి ఇవ్వడం జరిగింది. మాకు కేటాయించిన స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా భూమిని కబ్జా చేసి అక్కడ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇట్టి విషయంపై అనేకసార్లు జిల్లా కలెక్టర్ గారికి అదేవిధంగా సంబంధిత తహసీల్దార్ గారికి డిప్యూటీ తహసీల్దార్ గారికి ఆర్ఐ గారికి తర్వాత తెలంగాణ రాష్ట్ర %ాజ /ాు% కమీషన్ కు



ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా ఇప్పటివరకు మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని ఈరోజు గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికి వివరించి ఫిర్యాదు చేయడం జరిగింది. మాదిగల భవన్ కు కేటాయించిన స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చివేసి, ఆ స్థలంలో మాదిగ భవన్ నిర్మాణానికి సహకరించగలరని మంత్రి గారిని కోరడం జరిగింది.

## కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### -దసరా పండుగ లోపు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





(అచ్చంపేట ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో?నిర్మాణం జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులను పరిశీలించారు.ప్రస్తుతం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామపంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణం పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించి జరుగుతున్న జాప్యం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కాంట్రాక్టర్ ల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్ల విస్తరణ, అండర్ డ్రైయినేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు 4 లైన్స్ రోడ్డు, విద్యుద్దీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వంగూరు మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి డబల్ రోడ్డు విస్తీర్ణ పనులకు సంబంధించిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి అయ్యేలా పనులు ప్రారంభించాలని, కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీ అక్టోబర్ దసరా పండుగలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి దసరా రోజు వస్తుండటంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అందుకు అనుగుణంగా గ్రామంలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీ పూర్తిచేయాలన్నారు.అంతకుముందు కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న గుడ్లు బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే గుడ్లు చిన్న పరిమాణంలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడికి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, వివిధ శాఖల అధికారులు వంగూరు మాజీ జెడ్పిటిసి కెవియన్ రెడ్డి, ఎనుముల వేమారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

### -మండల యూత్ అధ్యక్షులు ఎలుసారి బాలరాజ్ నూతన గృహప్రవేశం మండల మాజీ జెడ్పిటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి



ఆగస్టు 30, అడ్డాకుల :

దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రం బీసి కాలనీలో మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షులు( యూత్ ప్రెసిడెంట్) ఎలుసరి బాలరాజు నూతన గృహప్రవేశం కార్యక్రమం వాస్తు పూజా కార్యక్రమం కుటుంబ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వచ్చారు. మాజీ జెడ్పిటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి తో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొని. బాలరాజ్ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.. అదేవిధంగా మండల యూత్ అధ్యక్షులు బాలరాజు కుమార్తె ఏలు సరి కీర్తన జన్మదినంలో పాల్గొని కేక్ కట్ చేయించి చిన్నారిని నిండు నూరేళు ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు.. వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి,శ్రీరాములు, శాఖాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ జయన్న గౌడ్, ఎల్సరి శ్రీనివాసులు, రమేష్ గౌడ్, జాజాల రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బొడ్డు రమేష్,విష్ణువర్ధన్ రెడ్డి,మహేష్ యాదవ్, జహంగీర్ గోరి,కృష్ణయ్య యాదవ్,వెంకటేష్, శ్రీనివాసులు,మునుగల లక్ష్మయ్య,రాములు, యువకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ జడ్చర్ల ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

### -ఏ ఆసుపత్రిని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం

### - ప్రభుత్వ ఆసుపత్రులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు

శుక్రవారం ఆమె జడ్చర్ల ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె ఓపి విభాగాన్ని సందర్శించి శుక్రవారం ఎంతమంది చికిత్స కోసం వచ్చారని ఆసుపత్రి సూపరింటిండెంట్ చంద్రకళను అడిగి తెలుసుకున్నారు. కాగా శుక్రవారం 510 మంది అవుట్ పేషెంట్లు ఆసుపత్రికి వచ్చారని సూపరింటిండెంట్ తెలుపగా, కొంతమంది రోగులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారని?ఏమయ్యిందని ? అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారితో మాట్లాడుతూ ఎప్పటినుండి జ్వరం వస్తున్నదని? ఇప్పుడు ఎలా ఉందని? అడిగారు.ఏ గ్రామాలు నుండి, ప్రాంతాల నుండి జ్వరాల కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ఏలాంటి వయస్సు వారికి జ్వారాలు వస్తున్నాయని ? డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఓపి తోపాటు, మహిళ ,పురుషుల వార్డులు, క్యాజువాలిటీ, చిన్నపిల్లలవిభాగం, డయాలసిస్ విభాగాలను పరిశీలించి ఆయా వార్డులలో రోగులతో మాట్లాడారు. డయాలసిస్ విభాగంలో బోర్ నీళ్ల సరిగా రావడం లేదని, మిషన్ భగీరథ నీరు కావాలని కోరగా, తక్షణమే మిషన్ భగీరథ తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆస్పత్రితో లోని వార్డులతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని,శానిటరీ సూపర్వైజర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంతమంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని? ఎన్ని షిఫ్టులు పనిచేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు ఆర్ ఎం ఓ ఎ జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, మహబూబ్ నగర్‌లి

## పి ఆర్ సి ని ప్రకటించి,పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను విడుదల చేయాలి

### -డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మణ్ నాయక్

### -డి టి ఎఫ్ తాడూర్ మండల కమిటీ ఎన్నిక.




(నాగర్ కర్నూల్ రూరల్:ఆగస్టు 30)

ఉపాధ్యాయ ఉద్యోగుల కు పి ఆర్ సి ని అమలుపరచి,పెండింగ్ లో ఉ న్న నాలుగు డీ ఏ లను వెంటనే విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తాడూర్ మండల కేంద్రంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా రవళీరమ,ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్,మహేష్ కార్యదర్శిగా రాజేశ్వర్,సుశీల, జోత్స్న లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన డిటిఎఫ్ కమిటీలకు నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన పి.ఆర్.సి ని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలతో పాటు ఉపాధ్యాయులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.నూతన మండల కమిటీ సభ్యులు జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వారు అన్నారు.

# గేమ్ ఛేంజర్ తప్పించుకున్న గండం



గేమ్ ఛేంజర్ డిసెంబర్ విడుదలని దిల్ రాజు సందర్భం వచ్చిన ప్రతిసారి నొక్కి వక్కాణిస్తున్నారు కానీ ఆ డేట్ ఒక్కటి అఫీషియల్ గా ప్రకటించాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. డిసెంబర్ 20 అనే సమాచారం డిస్ట్రిబ్యూటర్లకు అనధికారికంగా వెళ్లిపోయినా దర్శకుడు శంకర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే టీజర్ తో పాటు దాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది.

డిసెంబర్ 6 పుష్ప 2 ది రూల్ కు దీనికి మధ్య కేవలం రెండు వారాలే గ్యాప్ వచ్చేలా ఉన్నా ప్లానింగ్ లో మాత్రం ఎలాంటి మార్పు ఉండటం లేదు. దీన్ని కాసేపు పక్కన పెడితే గేమ్ ఛేంజర్ కు సంబంధించిన ఒక టెన్షన్ తగ్గింది. అదేంటంటే ఇప్పటిదాకా క్రిస్మస్ రేస్ లో ఉన్న అమీర్ ఖాన్ సితారే జమీన్ పర్ పోటీ నుంచి తప్పుకున్నట్టు ముంబై టాక్. నవంబర్ లోపు షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ రెండూ పూర్తి చేయడం అసాధ్యమని తేలడంతో హడావిడిగా రావడం కన్నా నెమ్మదిగా రిలీజ్ చేద్దామనే నిర్ణయానికి అమీర్ వచ్చారట. దీంతో చరణ్ కు ఊరట దక్కనుంది. ఎందుకంటే ఇప్పటికే ఓవర్సీస్ లో ముఫాసా ది లయన్ కింగ్ వల్ల థియేటర్ల సమస్య వచ్చేలా ఉంది. ఒకవేళ అమీర్ కూడా ఉంటే ఇబ్బంది ఎక్కువవుతుంది. సో ఇప్పుడు తను డ్రాప్ కావడం వల్ల సితారేకు ప్లాన్ చేసుకున్న స్క్రీన్లు గేమ్ ఛేంజర్ లాగేసుకోవచ్చు. అలా అని హిందీలో కాంపిటీషన్ లేదని కాదు. తేరి రీమేక్ బేబీ జాన్ డిసెంబర్ 25 వస్తుంది. దీన్నే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ గా చేస్తున్న సంగతి తెలిసిందే. అజిత్ విదయముయార్చి సైతం ఇదే డేట్ వైపు చూస్తోందట.

## గోట్ సౌండ్ తక్కువగా ఉందేంటి



ఇంకో వారం రోజుల్లో సెప్టెంబర్ 5న ది గ్రేటెస్ట్ అఫ్ ఆల్ టైం (గోట్) రిలీజ్ కాబోతోంది. మాములుగా విజయ్ సినిమా అంటేనే ఓ రేంజ్ హడావిడి ఉంటుంది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ హంగామా తెలిసిందే. తెలుగులోనూ తన క్రేజ్ ఎంతగా పెరిగిందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. గత ఏడాది బాలకృష్ణ, రవితేజ పోటీని తట్టుకుని లియో ఇక్కడ కమర్షియల్ గా సక్సెస్ కావడం అంటే మాటలు కాదు. అందుకే తన కొత్త మూవీ వస్తోందంటే దాని థియేటర్, డిస్ట్రిబ్యూషన్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడుతోంది. గోట్ కు మంచి సపోర్ట్ అయితే ఉంది కానీ ఆశించిన బజ్ లేదనేది ఫ్యాన్స్ భావన.

ఇక్కడ రెండు అంశాలు తీవ్రంగా ప్రభావం చూపిస్తున్నాయి. మొదటిది వెంకట్ ప్రభు ట్రాక్ రికార్డు. నాగ చైతన్యతో కస్టడీ అనే కళాఖండం తీసింది ఈయనే. ఒకప్పుడు అజిత్ గ్యాంబ్లర్, సూర్య రాక్షసుడు లాంటి న్యూ ఏజ్ థ్రిల్లర్స్ తీశారు కానీ ఇప్పుడు ఫామ్ లో లేని డొల్లతనం చైతు మూవీలో బయట పడింది. సో వెంకట్ ప్రభు బ్రాండ్ పని చేయడం లేదు. ఇక విజయ్ సినిమాల స్థాయిని పదింతలు పెంచే అనిరుద్ రవిచందర్ స్థానంలో యువన్ శంకర్ రాజా రావడం బజ్ ని తగ్గించేసింది. పాటలు ఛార్ట్ బస్టర్ అయ్యుంటే ఎలా ఉండేదో కానీ అంచనాలు పెంచడంలో అవి ఉపయోగపడలేదు.

వీటికి తోడు విజయ్ డీ ఏజింగ్ మీద వచ్చిన కామెంట్స్, నెగటివ్ ఫీడ్ బ్యాక్ డ్యామేజీని మరింత పెంచాయి. తమిళంలో ప్రమోషన్లు నాన్ స్టాప్ గా చేస్తున్నారు కానీ తెలుగులో ఇంకా మొదలుపెట్టలేదు. ఎలాగూ విజయ్ హైదరాబాద్‌కు రాడు.

## గురువారం రోజు అన్నీ సరిపోతున్నాయ్



రేవు విడుదల కాబోతున్న సరిపోదా శనివారం కోసం సర్వం సిద్ధమయ్యింది. తెలుగు రాష్ట్రాల ప్రధాన కేంద్రాల్లో ఉదయం 6 నుంచి 7 గంటల మధ్యలోనే ప్రీమియర్లు మొదలుకాబోతున్న నేపథ్యంలో రెగ్యులర్ మార్నింగ్ షో పడేలోగానే పూర్తి టాక్ బయటికి రాబోతోంది. నాని దసరాకు సైతం చూపించని కాన్ఫిడెన్స్ ఈసారి ప్రదర్శిస్తున్నాడు. ప్రమోషన్ల భారం మొత్తం భుజాన వేసుకుని రెండు మూడు వారాలుగా కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరగడమే కాదు చివరి నిమిషంలో వచ్చే ప్రింట్ ఒత్తిళ్లను సైతం చూసుకుంటూ వివేక్ ఆత్రేయ బరువుని తగ్గించే పనిలో ఉన్నాడు. అంత నమ్మకం ఈ సినిమా మీద. నిజానికి గురువారం రిలీజ్ అంటే ఒక రిస్క్ ఉంటుంది. వర్కింగ్ డే కాబట్టి వీకెండ్ లో కనిపించే జోరు ఈ రోజు అంతగా ఉండదు. కానీ దానికి భిన్నంగా సరిపోదా శనివారం అడ్వాన్స్ బుకింగ్స్ మంచి స్పీడ్ మీదున్నాయి. బుక్ మై షోలో పివిఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ చైన్ లేకుండానే 40 వేలకు దగ్గరలో టికెట్లు అమ్ముడుపోవడం శుభ సూచికం. మధ్యాహ్నం కొంత నెమ్మదిగా కనిపిస్తున్నా సాయంత్రం, సెకండ్ షోల బుకింగ్స్ చాలా వేగంగానే ఉన్నాయి. నాని ఈసారి బ్లాక్ బస్టర్ కొడతడనే నమ్మకం ప్రేక్షకుల్లో ముందస్తుగానే కలగడంతో ఖచ్చితంగా చూడాలనే నిర్ణయానికి వచ్చేస్తున్నారు.

అటు హిందీ బెల్టులో చూసుకుంటే స్త్రీ 2 జోరు తగ్గిన నేపథ్యంలో సూర్యస్ సాటర్డేగా అక్కడి ఆడియన్స్ ని పలకరిస్తున్న నాని డీసెంట్ టాక్ తెచ్చుకున్నా చాలు ఉత్తరాది సైడు హిట్టు కొట్టేస్తాడు. ప్రమోషన్ల భారం మొత్తం భుజాన వేసుకుని రెండు మూడు వారాలుగా కాళ్లకు చక్రాలు కట్టుకుని తిరగడమే కాదు చివరి నిమిషంలో వచ్చే ప్రింట్ ఒత్తిళ్లను సైతం చూసుకుంటూ వివేక్ ఆత్రేయ బరువుని తగ్గించే పనిలో ఉన్నాడు. అంత నమ్మకం ఈ సినిమా మీద.

నిజానికి గురువారం రిలీజ్ అంటే ఒక రిస్క్ ఉంటుంది.

## కలర్‌ఫుల్‌గా ఎన్నెన్నో.. సాంగ్



యువ కథానాయకుడు రామ్ కార్తీక్, కశ్వి జంటగా రూపొందుతున్న చిత్రం 'వీక్షణం'. పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై మనోజ్ పల్లేటి దర్శకత్వంలో పి.పద్మనాభ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలై ఈ సినిమా ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి 'ఎన్నెన్నో' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.

## భాగ్యశ్రీ బోర్సే అవకాశాలు నీటి బుడగేనా



ఊహించని విధంగా తీవ్ర నిరాశకు గురి చేసిన మిస్టర్ బచ్చన్ విడుదల ముందు వరకు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే ఎంత హాట్ టాపిక్ అయ్యిందో చూశాం.

రష్మిక మందన్న, శ్రీలీల, పూజా హెగ్డే లాగా అవకాశాలు క్యూ కడతాయని అందరూ భావించారు. దానికి తగ్గట్టే అమ్మడి గ్లామర్ షో పలువురు దర్శక నిర్మాతల దృష్టిలో పడింది. అయితే సినిమా దారుణంగా డిజాస్టర్ కావడంతో అమ్మడి అవకాశాల మీద ప్రభావం చూపించేలా ఉంది. తనను తీసుకోవాలని భావించిన పలు నిర్మాణ సంస్థలు ఇప్పుడు పునరాలోచనలో పడినట్టు తెలిసింది. మిస్టర్ బచ్చన్ బ్లాక్ బస్టర్ అయ్యుంటే లెక్క వేరుగా ఉండేది. రానా నిర్మాతగా దుల్కర్ సల్మాన్ హీరోగా రూపొందుతున్న కాంతాలో భాగ్యశ్రీ బోర్సేనే తీసుకున్నారు. కానీ ఇదింకా రెగ్యులర్ షూటింగ్ కి వెళ్ళలేదు.

విజయ్ దేవరకొండతో గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్న యాక్షన్ డ్రామాలో తనకు ఎక్కువ ప్రాధాన్యం ఉండదని అనధికార ఇన్ సైడ్ టాక్. పావు గంటకు పరిమితమయ్యే స్పెషల్ క్యారెక్టర్ ఇచ్చారని అంటున్నారు. లేదూ ఫుల్ లెన్త్ అయితే మాత్రం అదృష్టమే. అందం ఓకే కానీ పెర్ఫార్మన్స్ పరంగానూ ఈ అమ్మాయికి పెద్దగా మార్కులు పడలేదు. పైగా స్వంతంగా డబ్బింగ్ చెప్పడం డ్యామేజీని పెంచింది. హరీష్ శంకర్ కన్నా ఎక్కువ నష్టపోయింది తనే. ఎలాగూ హీరోయిన్ కొరత ఉంది కాబట్టి ఆ లోటుని వాడుకుని సరైన అవకాశాలు పట్టుకుని హిట్లు కొడితే భాగ్యశ్రీ బోర్సేకి మంచి భవిష్యత్తు ఉంటుంది.

కాకపోతే సక్సెస్, ఓపిక ఈ రెండూ ఉండాలి. మీనాక్షి చౌదరి ఈ సూత్రాన్ని పాటించే బిజీగా మారిపోయింది.

## హేమ కమిటీ నివేదికపై స్పందించిన సమంత



మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై జస్టిస్ హేమ కమిటీ రూపొందించిన నివేదిక ద్వారా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి.

దాంతో ఈ రిపోర్ట్‌పై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. తాజాగా దీనిపై నటి సమంత స్పందించింది. హేమ కమిటీ పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన సమంత.. ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యూసీసీ) చొరవ వల్లే కమిటీ నివేదిక సాధ్యమైందని తెలిపింది. సినీ పరిశ్రమలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడానికి డబ్ల్యూసీసీ కృషి అమోఘమని మెచ్చుకుంది.

పని ప్రదేశాల్లో భద్రత అనేది మహిళల కనీస అవసరమని ఈ సందర్భంగా ఆమె పేర్కొంది. "కేరళలోని డబ్ల్యూసీసీ పని తీరును నేను చాలా కాలంగా గమనిస్తున్నాను. డబ్ల్యూసీసీ నిర్ణయం వల్లే హేమ కమిటీ నివేదిక సాధ్యమైంది. ఈ రిపోర్ట్ ద్వారా పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులు బయటకు వచ్చాయి. సురక్షితమైన, గౌరవప్రదమైన పని ప్రదేశాలు మహిళలకు కనీస అవసరాలు. అయినా ఇప్పటికీ వీటి కోసం చాలా మంది పోరాటం చేస్తూనే ఉన్నారు. కానీ వారి ప్రయత్నాలకు ఫలితం శూన్యం. కనీసం ఇప్పటికైనా ఈ విషయాలపై తగిన నిర్ణయాన్ని తీసుకుంటారని ఆశిస్తున్నాను. డబ్ల్యూసీసీలో ఉన్న నా మిత్రులకు, సోదరీ మణులకు ధన్యావాదాలు తెలుపుతున్నాను" అని సమంత చెప్పుకొచ్చింది.

## చిరు ముగిస్తుంటే.. పవన్ మొదలుపెట్టాడు

గత కొన్ని రోజులుగా మెగా అభిమానుల ఉత్సాహం మామూలుగా లేదు. ఆగస్టు 22న చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని రిలీజ్ చేసిన 'ఇంద్ర' మూవీ ఎంతగా సందడి చేసిందో తెలిసిందే. కొత్త సినిమాలకు దీటుగా.. ఇంకా చెప్పాలంటే కొత్త సినిమాలను మించి ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర వసూళు రాబట్టింది. చిరంజీవి సైతం ఈ సినిమాకు జరిగిన అడ్వాన్స్ బుకింగ్స్, అభిమానుల హంగామా చూసి ఎగ్జైట్ అయ్యారు. స్వయంగా వీడియో బైట్ ఇవ్వడమే కాక.. రిలీజ్ తర్వాత 'ఇంద్ర' టీంనంతా పిలిచి సన్మానం చేశాడు. ఈ సినిమా రిలీజ్ ప్లానింగ్ కూడా చాలా బాగా జరిగింది.

విదేశాల్లో రీ రిలీజ్ చిత్రాల్లో హైయెస్ట్ గ్రాసర్‌గా నిలవడమే కాక.. తెలుగు రాష్ట్రాల్లో కూడా 'ఇంద్ర' హౌస్ ఫుల్స్‌తో రన్ అయింది. వారం తర్వాత కూడా 'ఇంద్ర' ఇంకా ఆడుతుండడం విశేషం. ఐతే 'ఇంద్ర' రీ రిలీజ్ రన్ ముగింపు దశకు వస్తున్న సమయంలోనే మెగా అభిమాలకు ఇంకో పండుగ వచ్చింది.



సెప్టెంబరు 2న పవన్ కళ్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన బ్లాక్ బస్టర్ మూవీ 'గబ్బర్ సింగ్'ను భారీ స్థాయిలో రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని గతంలోనూ రీ రిలీజ్ చేశారు. కానీ ఈసారి హంగామా వేరే లెవెల్లో ఉంది.

## పుష్ప 3 వెనుక పక్కా వ్యూహం....!



పుష్ప 1 ది రైజ్, పుష్ప 2 ది రూల్ తర్వాత పుష్ప 3 ది రోర్ ఉంటుందని మా సైట్ ఫిబ్రవరిలోనే ఎక్స్ క్లూజివ్ అప్డేట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి అనుగుణంగా అడుగులు పడుతున్నాయి. ఇటీవలే విడుదలైన మారుతినగర్ సుబ్రహ్మణ్యం ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన రావు రమేష్ మూడో భాగంలోనూ తనకు ఎక్కువ స్కోప్ ఉంటుందని చెప్పడంతో అనధికారికంగానే అఫీషియల్ ముద్ర వచ్చినట్టయ్యింది. ఒకవేళ ఇదే నిజమైతే స్టార్ హీరోల్లో మొదటి మూడు భాగాల ప్యాన్ ఇండియా మూవీ చేసిన వాడిగా అల్లు అర్జున్ పేరు ప్రత్యేకంగా నిలిచిపోతుంది.

ఇక వ్యూహం సంగతి చూద్దాం. పుష్ప 2 డిసెంబర్ లో రిలీజయ్యాక బన్నీకి చాలా గ్యాప్ రానుంది. అట్లీతో ప్రాజెక్టు ఓకే అయ్యిందని పదే పదే లీక్ కావడం తప్పించి నిజంగా ఉంటుందా లేదానే కన్ఫర్మేషన్ దొరకడం లేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రిప్ట్ పనులు ఇంకా కొలిక్కి రాలేదు. స్పిరిట్, యానిమల్ పూర్తి చేసి 2028 తర్వాత కానీ సందీప్ రెడ్డి వంగా అందుబాటులోకి రాడు. సో అల్లు అర్జున్ కనక పుష్ప 3 సిద్ధంగా ఉంచుకుంటే వచ్చే ఏడాది లేదా ఆ పై సంవత్సరం దాన్ని విడుదల చేయడం ద్వారా గ్యాప్ లేని సంకేతాన్ని అభిమానులకు పంపుకోవచ్చు. ఇది నిజమా కాదాని తెలిసేది కూడా పార్ట్ 2 షో పడ్డాకే. ఈ లెక్కన దర్శకుడు సుకుమార్ పుష్ప 3 కోసం మరికొంత కాలం ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.